# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 18 బుధవారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 148

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

జీవో 140ని సవరించాలి

ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు హైకోర్టులో ఊరట

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ




3లో



2లో..

## రాష్ట్రపతి ముర్ముకు హైదరాబాద్‌లో ఘన స్వాగతం

స్వాగతం పలికిన గవర్నర్, సీఎం

శీతాకాల విడిది కోసం నగరానికి వచ్చిన రాష్ట్రపతి

ఈనెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం



2లో..

## ఐదో ఆర్థికశక్తిగా ఎదిగిన భారత్

55 ఏళ్ల కాంగ్రెస్ ఏలుబడిలో 77సార్లు సవరణలు

కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు

సర్దార్ వల్లనే దేశం ఐక్యంగా ఉంది

రాజ్యసభలో చర్చలో హోంమంత్రి అమిత్ షా

# అప్పులపై అమీతుమీ!



రాష్ట్ర అప్పులు, పెండింగు బిల్లులపై శాసనసభలో మంగళవారం ఆర్థికశాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, భారాస సభ్యుడు హరీశ్‌రావుల మధ్య వాడీవేడీ చర్చ నడిచింది. సవాళ్లు, ప్రతి సవాళ్లతో శాసనసభ దద్దరిల్లింది.

వాదప్రతివాదాలతో దద్దరిల్లిన శాసనసభ

భట్టి విక్రమార్క, హరీశ్‌రావుల సవాళ్లు, ప్రతిసవాళ్లు

ఏడాదిలోనే ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు తీసుకుందని హరీశ్ ధ్వజం

దీనిపై సభలో సమగ్రంగా చర్చించాలని డిమాండ్

ఆయన వాదనలను తోసిపుచ్చిన భట్టి

రూ.52 వేల కోట్ల రుణమే తీసుకున్నామని వెల్లడి

ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటలేదని స్పష్టీకరణ



హైదరాబాద్‌కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డును 30 ఏళ్లకు భారాస హయాంలో లీజుకు ఇచ్చి సొమ్ము చేసుకున్నారు. వారి తరహాలోనే మేం కూడా కమర్షియల్ ట్యాక్స్ వసూళ్లను, మరికొన్నింటిని 30 సంవత్సరాలకు అదానీ, అంబానీలకు అప్పగిస్తే తర్వాత వచ్చే ప్రభుత్వాలు ఎలా మనుగడ సాగిస్తాయి? ప్రజలు ఎన్నిసార్లు తిరస్కరించినా వారిలో మార్పు రావడం లేదు. అప్పులు, ఆస్తుల విషయంలో చర్చించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. హరీశ్‌రావు సవాల్‌ను స్వీకరిస్తున్నాను.రాష్ట్ర అప్పులు, పెండింగు బిల్లులపై శాసనసభలో మంగళవారం ఆర్థికశాఖ మంత్రి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, భారాస సభ్యుడు హరీశ్‌రావుల మధ్య వాడీవేడీ చర్చ నడిచింది. సవాళ్లు, ప్రతి సవాళ్లతో శాసనసభ దద్దరిల్లింది. రాష్ట్రంలో ఎఫ్ఆర్‌బీఎం, దాని కిందికి రాని రుణాల స్థితిపై భారాస సభ్యులు అడిగిన ప్రశ్నపై అధికార, ప్రతిపక్షాల మధ్య వాదప్రతివాదాలు చోటుచేసుకున్నాయి. అప్పులతో పాటు బీఏసీ సమావేశానికి సంబంధించిన అంశాలు, సభాహక్కుల ఉల్లంఘన తీర్మానం, ఉచిత విద్యుత్ తదితర అంశాలపై మాటల యుద్ధం నడిచింది. హరీశ్‌రావు, ఇతర సభ్యుల ప్రశ్నలను సభాపతి చదువుతున్న సమయంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సభలో లేరు. దీనిపై మాజీ మంత్రి హరీశ్‌రావు లేచి నిరసన తెలిపారు. 'గత 21 ఏళ్లుగా నేను సభలో ఉన్నాను. మంత్రిగా పనిచేశాను. ప్రతిపక్షంలో ఉన్నాను. స్పీకర్ ప్రశ్న చదివినప్పుడు మంత్రి సీట్లో లేకపోయిన సందర్భం ఇదొక్కటే.సభలో ప్రశ్నోత్తరాలు ఉన్నప్పుడు భట్టివిక్రమార్క లేకపోవడం దురదృష్టకరం" అని పేర్కొన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు ఆగ్రహం వ్యక్తంచేస్తూ కేసీఆర్ ఎక్కడని ప్రశ్నించారు. ప్రతి అంశాన్ని రాజకీయం చేయవద్దని, భట్టి వస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. ఇంతలో భట్టివిక్రమార్క రావడంతో ప్రశ్నోత్తరాలు మొదలయ్యాయి. భట్టి మాట్లాడుతూ.. "గత ఏడాది డిసెంబరు నుంచి ఈ ఏడాది నవంబరు వరకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చిన రుణాలు రూ.51,277.71 కోట్లు కాగా.. డ్రా చేసినవి రూ.51,891.44 కోట్లు. 2023 డిసెంబరు నుంచి 2024 నవంబరు 30 వరకు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎం రుణాలు రూ.52,118 కోట్లు. ఇదే సమయంలో కార్పొరేషన్లు, ఎస్పీవీలు డ్రా చేసిన ఎఫ్ఆర్‌బీఎంయేతర రుణాలు రూ.61,991.14 కోట్లు" అని వివరించారు.

**ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు: హరీశ్‌రావు**

సభ్యులు అడిగిన ప్రశ్నకు భట్టి సమాధానం ఇచ్చిన అనంతరం హరీశ్‌రావు మాట్లాడారు. "రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్‌బీఎం కింద తీసుకున్న అప్పులు రూ.51,277 కోట్లు. ఈరోజు ఉదయం ఆర్బీఐ నివేదిక తీసుకున్నాను. ఈరోజు వరకు కలిపితే ఇంకో రూ.4 వేల కోట్లు పెరిగింది. అంటే ఎఫ్ఆర్‌బీఎం కింద రూ.55,277 కోట్లు తీసుకున్నట్లు నివేదికలో ఉంది. కార్పొరేషన్ గ్యారంటీల కింద రూ.61,991 కోట్లు తీసుకున్నారు. మరో రూ.10,099 కోట్లు గ్యారంటీలు లేకుండా తీసుకున్నారు. మొత్తంగా ఏడాది పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.1,27,367 కోట్లు. ఇలాగే కొనసాగితే ఐదేళ్లలో రూ.6,36,835 కోట్లవుతుంది. భారాస హయాంలో చేసిన మొత్తం అప్పు రూ.4,17,496 కోట్లు మాత్రమే. భారాస పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో విడుదల చేసిన శ్వేతపత్రంలో రూ.6,71,757 కోట్లు తీసుకున్నారని పేర్కొన్నారు. బహిరంగ సభల్లో ముఖ్యమంత్రి, మంత్రులు రూ.7 లక్షల కోట్లని అంటున్నారు. ఈరోజు మీరు రూ.7,11,911 కోట్ల అప్పు చేశారని అన్నారు. గోరంతను కొండంత చేసి గోబెల్స్ ప్రచారం చేస్తూ అవాస్తవాలు చెప్పారు. నేను సభలో సవాల్ చేస్తున్నా. దీనిపై సమగ్రంగా చర్చించాలి. మా హయాంలో తెచ్చిన అప్పులతో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాం. భారాస ప్రభుత్వం ఆస్తులను సృష్టించింది. కానీ, కాంగ్రెస్ ఏడాదిలోనే రూ.1.27 లక్షల కోట్ల అప్పు తెచ్చింది. ఇవి ఆర్బీఐ ప్రకటించిన లెక్కలు. ఇంత అప్పు తెచ్చి ఏం చేశారో చెప్పలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఆరు గ్యారంటీలు సహా ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. అప్పులు చేసి.. కమీషన్లు పంచుకున్నారు. పైగా గత ప్రభుత్వం చేసిన అప్పులంటూ దుష్ప్రచారం చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్ర అప్పులపై గత శాసనసభ సమావేశాల్లో తప్పుడు లెక్కలు ఇచ్చి అసెంబ్లీని తప్పుదోవ పట్టించారని మేం సభాహక్కుల తీర్మానం ఇచ్చాం. దీనిపై చర్చకు అనుమతించాలి" అని హరీశ్‌రావు అన్నారు.

**ఏడాదిలో మేం చేసిన అప్పు రూ.52 వేల కోట్లే: భట్టి**

హరీశ్‌రావు మాట్లాడిన తర్వాత దానిపై భట్టివిక్రమార్క స్పందించారు. "మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.లక్ష కోట్లు అప్పు చేసిందని విపక్షాలు చేసే ప్రచారంలో వాస్తవం లేదు. మేం చేసిన అప్పులు రూ.52 వేల కోట్లు మాత్రమే. భారాస హయాంలోని అప్పులకు వడ్డీ, అసలు కలిపి 11 నెలల్లో రూ.66,000 కోట్లు చెల్లించాం.

## అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ

ఈ-కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమే

దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి

అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు నిర్వహించాలి

100 శాతం రుణమాఫీ నిజమైతే రాజకీయ సన్యాసం చేస్తా

రేవంత్ కు ఓటేసినందుకు కొడంగల్ ప్రజలు బాధపడుతున్నారు

రేవంత్ రెడ్డి దొంగ హామీలు ఇచ్చారు

రాహుల్ గాంధీ నుంచి కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



2లో..



2లో..

## రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు

సకాలంలో రైతులకు బిల్లులు చెల్లిస్తున్నాం

ఉచిత కరెంటు ఇస్తున్నామని

డిస్కంలకు కూడా డబ్బులు చెల్లించలేదు

గతంలోని డిస్కం బిల్లులు కూడా మేమే చెల్లిస్తున్నాం

ప్రతి శాఖలోనూ బకాయిలు ఉంచారు

శాసనసభలో డిప్యుటీసిఎం భట్టి విక్రమార్క వెల్లడి

రూ.52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నాము గతం ప్రభుత్వం అప్పులకు వడ్డీలు కడుతున్నాం సివిల్ సప్లై బిల్లులు కూడా రూ.62 వేల కోట్లు అప్పు చేసిపెట్టారు ప్రస్తుతం రైతులు పండించిన ప్రతి పంటను కొంటున్నాం

## ఆరు గ్యారెంటీలు ఎప్పుడు నెరవేరుస్తారు



**హైదరాబాద్:** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చి నేటికి ఏడాది పూర్తయిందని.. హామీలు నెరవేర్చకుండా ఇంకెంతకాలం ప్రజలను మోసం చేస్తారని భాజపా శాసనసభాపక్ష నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలు నెరవేర్చేందుకు తగినంత బ్జడెట్ లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెబుతున్నారు. అన్ని వాస్తవాలు తెలిసినా అధికారం కోసం

తప్పుడు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారు. అధికారంలోకి వచ్చి ఏడాదైనా ఆరు గ్యారంటీలు అమలు చేయని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిపై చీటింగ్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నా. ప్రజల్ని మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులంతా రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలి. కాంగ్రెస్ హామీలపై వాయిదా తీర్మానం ఇస్తే స్పీకర్ తిరస్కరించారు. అసెంబ్లీలో మాట్లాడనీయకుండా అధికార పక్షం మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోంది. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని ప్రశ్నిస్తున్నాం' అని మహేశ్వర్‌రెడ్డి అన్నారు.

# లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి

అర్జున్ రామ్ మేఘ్వాల్

129వ రాజ్యాంగ సవరణ ద్వారా సభలోకి బిల్లు

ఓటింగ్ కోరిన విపక్ష సభ్యులు

స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్

అనుకూలంగా 269, వ్యతిరేకంగా 198 ఓటు

ఒకే దేశం.. ఒకే ఎన్నికల బిల్లుకు లోక్‌సభ అనుమతి

బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ ఆమోదం

తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు

రాజ్యాంగ విధ్వంసం అంటూ ఆందోళన

రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమేనన్న టీఎంసీ

ఓటింగ్ ద్వారా బిల్లును సభలో ప్రవేశపెట్టిన కేంద్రం తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాలు బిల్లు తేవడం నియంతృత్వమని విమర్శ రాష్ట్రాల అధికారాలపై పెత్తనం కాదన్న ప్రభుత్వం ప్రధానే జేపీసీకి పంపమన్నారు: అమిత్ షా అనుకూల ఓట్లు 269 వ్యతిరేకం 198



3లో

వేగుచుక్క

## రాష్ట్రపతి ముర్ముకు హైదరాబాద్‌లో ఘన స్వాగతం

**హైదరాబాద్:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. హాకీంపేట విమానాశ్రయంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో గవర్నర్, సీఎంతో పాటు మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు. రాష్ట్రపతి హాకీంపేట నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్ వచ్చారు. రాష్ట్రపతి రేపు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం నిర్వహిస్తారు.

# ఐదో ఆర్థికశక్తిగా ఎదిగిన భారత్

న్యూఢిల్లీ : మనల్ని పాలించిన బ్రిటన్‌ను అధిగమించి భారత్ ప్రస్తుతం ఐదో ఆర్థికశక్తిగా అవతరించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గుర్తు చేశారు. కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనలో 77 సార్లు రాజ్యాంగ సవరణ జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. రాజ్యసభలో రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం మరింత బలం చేకూర్చిందని అన్నారు. నియంతృత్వ అహంకారంతో విర్రవీగిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కళ్లద్దాలు పరాయి దేశానివైతే.. భారతీయత ఎప్పటికీ కనిపించదంటూ రాహుల్ గాంధీకి చురకలు అంటించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్య్రపు హక్కును కాలరాసేందుకు అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మండిపడ్డారు. భారత్ ఎప్పటికీ స్వతంత్ర ఆర్థిక శక్తిగా ఎదగలేదంటూ చెప్పిన హస్తం పార్టీకి దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అమిత్‌షా అన్నారు.

దేశాన్ని ఏకం చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రశంసించారు. ఆయన వల్లే దేశం ఇవాళ ఐక్యంగా ఉందన్నారు. అప్పట్లో ఆయన చేసిన కృషి వల్లే భారత్ మహోన్నత దేశంగా ఆవిర్భవించిందన్నారు. ఒక్క రక్తపు బొట్టు కూడా చిందించకుండా బ్రిటిష్ వారి నుంచి అధికార మార్పిడి జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌పై అమిత్ షా విమర్శలతో విరుచుకుపడ్డారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే వారికి అపన్నహస్తం అందించారని అమిత్ షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముస్లిం మహిళల హక్కులను ఏళ్ల తరబడి కాలరాశారని విమర్శించారు. ప్రజల అభిమానాన్ని పొందలేక..ఎన్నికల్లో ఓడిపోయి.. ఈవీఎంలను తప్పుబట్టడం సిగ్గుచేటన్నారు. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమికి కారణం ఈవీఎంలే అని చెప్పిన కాంగ్రెస్.. ఝార్ఖండ్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

# అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ



**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ అని పేర్కొన్నారు. ఈ %-% కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులనే కాదు.. సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిని కూడా అరెస్టు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. సోషల్‌మీడియాలో పోస్టులు పెడితే పీడీ యాక్ట్ పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. కొడంగల్ రైతులు కూడా రేవంత్ రెడ్డికి ఓటేశామని బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి, లగచర్ల రైతులను అరెస్టు చేసి 35 రోజులైందని తెలిపారు. నాంపల్లి కోర్టులో లగచర్ల రైతులు, పట్నం నరేందర్ రెడ్డి కేసులపై వాదనలు ముగిశాయని చెప్పారు. మనకు అనుకూలంగా తీర్పు రాకుంటే హైకోర్టు, సుప్రీంకోర్టుకు కూడా వెళదామని స్పష్టం చేశారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగేవరకు సర్కార్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని తుక్కుతుక్కుగా ఓడించే సత్తా పట్నం నరేందర్ రెడ్డికి ఉందని కేటీఆర్ తెలిపారు. నరేందర్ రెడ్డి గుండె ధైర్యానికి సెల్యూట్ చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది కింద రాష్ట్రమంతటా తిరిగి దొంగ హామీలు ఇచ్చారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై చర్చకు ఎక్కడికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ ఎక్కడైనా పూర్తయ్యిందా అని ప్రశ్నించారు. దీనిపై చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. ఒక్క ఊళ్లో అయినా వంద శాతం రైతు రుణమాఫీ చేసినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలిపారు. ఏడాది కడుపు కట్టుకుంటే 49 కోట్లు మాఫీ చేస్తామని రేవంత్ బీరాలు పలికారని అన్నారు. కానీ ఇప్పటివరకు రైతుల ఖాతాలో 13 కోట్లకు మించి పడలేదని చెప్పారు. వానాకాలంలో రైతుభరోసాను ఎగ్గొట్టిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఇచ్చిన రూ.10వేల రైతుబంధు కూడా ఇవ్వడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ నుంచి మొదలుపెడితే కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేందుకు ఏదైనా ఉపాయం ఉందా అని ప్రజలంతా అడుగుతున్నారని తెలిపారు. నీలి రంగు నక్కను ఎప్పుడు వదిలించుకుందామా అని తెలంగాణ సమాజం ఎదురుచూస్తోందని తెలిపారు. రోషం ఉన్నవాడైతే ప్రజల తిట్లకు రేవంత్ రెడ్డి ఎప్పుడో చచ్చిపోతుండే అని ఎద్దేవా చేశారు.

# రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ మంగళవారం వాడివేడిగా సాగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ భగ్గుమనడంతో, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనలకు దిగారు. ఈసారి భట్టి విక్రమార్క తనదైన శైలిలో విరుచుకు పడడంతో చర్చ లో దుమారం లేచింది. రైతు కూలీల కోసం భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు పథకంను ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విషయం తెలిసిందే. ఈ పథకం అమల్లోకి తెచ్చేందుకు సీఎం రేవంత్ సర్కార్ అంతా సిద్ధం చేస్తోంది. ఈ విషయాన్ని ఖమ్మం పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. మీరు రైతులకే పథకాలు వర్తింప జేస్తున్నారు, రైతు కూలీలకు ఏమి లేవా అనడంతో భట్టి ఖమ్మంలో ఏ మాట చెప్పాల్సి వచ్చింది. అయితే ఇదే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రివిలేజ్ మోషన్ చేయాలంటూ గగ్గోలు పెట్టారు. ఈ విషయంపై స్పందించిన భట్టి విక్రమార్క మైక్ అందుకొని మాటలకు పదును పెట్టారు. ఏమి మీ భూస్వామ్య రాజ్యం, తట్టుకోలేక పోతున్నారా, రైతులతో పాటు కూలీలకు తాము పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. అది కూడా ఓర్వలేక బీఆర్ఎస్ పథకం అమలుకు అడ్డు తగిలేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే పదేళ్లు అప్పులు మిగిల్చి, ఇప్పుడు కాంగ్రెస్ సుపరిపాలన అందించడం ఏమాత్రం బీఆర్ఎస్ కు రుచించడం లేదని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ రూల్స్ బుక్ పై భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ రూల్స్ బుక్ ను ఇష్టారీతిన మార్చిందని, ఆ రూల్స్ ఇప్పటికీ అమలవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అసెంబ్లీలో ప్లకార్డులు ప్రదర్శించరాదని రూల్స్ మార్చారని, కానీ ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ రూల్స్ పాటించడం లేదన్నారు. నాడు మీ స్వార్థం కోసం ఎన్ని మార్పులైనా చేస్తారు, నేడు ప్రభుత్వం మారితే అవి పాటించరా అంటూ భట్టి ప్రశ్నించారు.

# పవన్ పర్యటనతో అధికారుల్లో కదలిక

కాకినాడ: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కాకినాడ పోర్టును పరిశీలించిన తర్వాత అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. స్టెల్లా నౌక ద్వారా పీడీఎస్ బియ్యం విదేశాలకు తరలిస్తున్నా రన్న సమాచారంతో గత నెల 29న పవన్ కల్యాణ్, పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జిల్లా అధికారులతో కలిసి నౌకను పరిశీలించారు. ప్రభుత్వం విచారణకు ఆదేశించడంతో అధికారులు రంగంలోకి దిగారు. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై మంగళవారం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. 'నవంబరు 29న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్టెల్లా షిప్‌ను పరిశీలించిన తర్వాత ఐదు విభాగాల అధికారులు బృందంగా ఏర్పడి 12గంటల పాటు స్టెల్లా షిప్‌లోని 5 కంపార్ట్‌మెంట్లలో తనిఖీలు నిర్వహించి 12శాంపిల్స్ సేకరించారు. షిప్‌లో దాదాపు 4వేల టన్నుల బియ్యం ఉన్నాయి. వాటిలో 1,320 టన్నుల పీడీఎస్ బియ్యం ఉన్నట్టు నిర్ధరించాం. ఈ షిప్ ద్వారా సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ బియ్యం ఎగుమతి చేస్తున్నట్టు దర్యాప్తులో తేలింది. వాళ్లు ఎక్కడి నుంచి బియ్యం తీసుకొచ్చారు, ఎక్కడ నిల్వ చేశారనేదానిపై దర్యాప్తు జరుగుతోంది.

1,320 టన్నుల బియ్యాన్ని వెంటనే షిప్ నుంచి అన్‌లోడ్ చేయించి సీజ్ చేస్తాం. కాకినాడ పోర్టులో ఇంకా లోడ్ చేయాల్సిన బియ్యం 12వేల టన్నులు ఉన్నాయి. వాటిలో ఎక్కడా పీడీఎస్ బియ్యం లేవని నిర్ధరించుకున్న తర్వాతే లోడింగ్‌కు అనుమతిస్తాం. కాకినాడ యాంకేజ్ పోర్టు, డీప్‌సీ వాటర్ పోర్టులో కూడా మరో చెక్‌పోస్టు ఏర్పాటు చేశాం. ఒక్క గ్రాము పీడీఎస్ బియ్యం కూడా దేశం దాటకుండా చర్యలు తీసుకుంటాం. షిప్‌ను ఎప్పుడు రిలీజ్ చేయాలనే దానిపై త్వరలో నిర్ణయం తీసుకుంటాం. నిజాయతీగా బియ్యం వ్యాపారం చేసేవారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. వ్యాపారులు, కూలీలు భయపడాల్సిన అవసరం లేదు' అని కాకినాడ కలెక్టర్ స్పష్టం చేశారు. గిడ్డంగుల్లో రేషన్ బియ్యం అంశంపై 13 సంస్థలపై కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆయా సంస్థలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

# హైకోర్టుకు చేరిన నౌక స్టెల్లా వ్యవహారం

**అమరావతి:** కాకినాడ పోర్టులోని ఎంవీ స్టెల్లా నౌక వ్యవహారం ఏపీ హైకోర్టుకు చేరింది. పారా బాయిల్డ్ రైస్‌ను కాకినాడ పోర్టులోని స్టెల్లా నౌకలో లోడ్ చేసేందుకు అనుమతి ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన
న్యాయస్థానం.. దీనిపై పూర్తి వివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. బియ్యం రవాణా
చేసేందుకు అనుమతులు ఉన్నాయా?అని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. నౌకలో బియ్యం లోడ్ చేయకుండా అడ్డుకునేందుకు ప్రభుత్వానికి ఉన్న అధికారాలు ఏమిటని ధర్మాసనం అడిగింది. తమ బియ్యాన్ని నౌకలో లోడ్ చేయకుండా అడ్డుకుంటున్నారని చిత్ర, యాగ్రి ఎక్స్‌పోర్ట్, పద్మశ్రీ రైస్‌మిల్, సూర్యశ్రీ రైస్‌మిల్ యజమానులు భాస్కరరెడ్డి, గంగిరెడ్డి, విశ్వనాథరెడ్డిలు హైకోర్టులో పిటిషన్లు వేశారు. వివరాలు సమర్పించేందుకు సమయం కావాలని అడిషనల్ అడ్వొకేట్ జనరల్ న్యాయస్థానాన్ని కోరారు. ఏఏజీ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం తదుపరి విచారణను ఈనెల 19కి వాయిదా వేసింది.



మరోవైపు స్టెల్లా నౌక వ్యవహారంపై పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. స్వాధీనం చేసుకున్న 4,093 బస్తాలను ఎల్ఎంఎస్ పాయింట్లకు తరలించినట్లు మంత్రి తెలిపారు. వీటి మొత్తాన్ని పంచనామా చేశామని, ఆ సమయంలో వీడియో రికార్డింగ్ సైతం చేసినట్లు నాదెండ్ల చెప్పారు. చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని, రూల్ ఆఫ్ లా ఇంప్లిమెంట్ కావాల్సిందేనని మంత్రి అన్నారు. పేద ప్రజలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యాన్ని కొందరు దారి మళ్లిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకుని దర్యాప్తు చేపట్టామని వెల్లడించారు. కూటమి ప్రభుత్వంలో అనవసరంగా ఎవరిపైనా కక్షసాధింపు చర్యలు ఉండవని నాదెండ్ల చెప్పారు. ఘటనపై క్షేత్రస్థాయిలో నిజాలు వెలుగులోకి రావాలని మంత్రి చెప్పుకొచ్చారు. ఎవరూ ఏం చేయలేరని ధీమాతోనే కొంతమంది మోసాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ప్రక్షాళన దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని, అంతిమంగా ప్రజలకు న్యాయం జరిగేలా చేస్తామని మంత్రి నాదెండ్ల చెప్పారు.

పేద ప్రజలకు చెందాల్సిన రేషన్ బియ్యాన్ని దారి మళ్లిస్తున్నారని.. క్షేత్రస్థాయిలో వాస్తవాలను తెలుసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అన్నీ పరిశీలించాకే చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో ఆయన మాట్లాడుతూ..'మరో గిడ్డంగిపైనా అనుమానం ఉంది.. తనిఖీ చేస్తాం. 243 టన్నుల రేషన్ బియ్యం దారి మళ్లించేందుకు ప్రయత్నించారు. వ్యవస్థను ఎంతగా ఖూనీ చేశారో ప్రజలు గ్రహించాలి. ఎవరిపైనా కక్ష సాధింపులు ఉండవని పదేపదే చెబుతున్నాం. నిజాయతీగా పనిచేస్తాం. తప్పు చేసినవారెవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని స్పష్టం చేశారు.

కాకినాడ పోర్టులోని స్టెల్లా నౌకలో ఇప్పటికే 1320 టన్నుల రేషన్ బియ్యాన్ని గుర్తించినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. మచిలీపట్నం మాజీ ఎమ్మెల్యే, వైకాపా నేత పేర్ని నానికి చెందిన గోడౌన్‌లో 185 టన్నుల రేషన్ బియ్యం మాయమయ్యాయి. దీనికి సంబంధించి పేర్ని నాని సతీమణి జయసుధపై అధికారులు కేసు నమోదు చేశారు.

# పిలవని పేరంటంగా జోగి రమేశ్ హాజరు

**అమరావతి:** నూజివీడులో గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వైసీపీ నేత, మాజీ మంత్రి హాజరుకావడం వివాదాస్పదంగా మారింది. కార్యక్రమానికి కూటమి నేతలు ఆహ్వానించ కుండానే జోగి వచ్చారని మంత్రి కొలుసు పార్థసారథి, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇప్పటికే వివరణ ఇచ్చారు. అయితే ఘటనపై తెలుగు తమ్ముళ్లు మాత్రం ఆగ్రహం వ్యక్తం చేస్తూనే ఉన్నారు. దీంతో సీఎం చంద్రబాబు నాయుడిని మంగళవారం మంత్రి పార్థసారథి కలిశారు. ఏపీ సచివాలయానికి వచ్చిన మంత్రి.. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఘటనపై పూర్తి సమాచారాన్ని చంద్రబాబుకు వివరించారు. జోగి రమేశ్ కార్యక్రమానికి రావడంతో తమకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. 'నూజివీడు ఘటనపై ఏపీ సచివాలయానికి వెళ్లి సీఎం చంద్రబాబుని కలిశాను. వైసీపీ నేత జోగి రమేశ్ ఎపిసోడ్‌లో టీడీపీ కార్యకర్తలు బాధపడిన మాట నిజమే. గౌడ సామాజికవర్గం వాళ్లు కార్యక్రమాన్ని డిజైన్ చేశారు. నాకు పంపిన ఇన్విటేషన్‌లో జోగి



రమేశ్ పేరు లేదు. ఎన్జీ రంగా శిష్యుడిగా ఆయన అడుగుజాడల్లో నడిచిన ఓ మహానాయకుడి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్లాను. అక్కడికి జోగి రమేశ్ వచ్చారు. కూటమి నేతలు ఎవ్వరూ అతన్ని పిలవలేదు. అప్పటికీ అందరికంటే ముందే మాట్లాడి నేను వచ్చేశాను. ఇకపై ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటానని సీఎంకు చెప్పాను. కొన్ని నెలల ముందే పార్టీలోకి వచ్చినా టీడీపీ కార్యకర్తలు నన్ను ఆదరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపై జోగి రమేశ్ దాడికి వెళ్లినప్పుడు అందరితోపాటు నేను బాధపడ్డా. అలాంటి వ్యక్తితో నేను వేదికను పంచుకోవాల్సి వచ్చింది. అది నా ప్రమేయం లేకుండా జరిగిన విషయం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటానని సీఎంకు వివరించానని అన్నారు. తెదేపా కార్యకర్తలకు మంత్రి కొలుసు పార్థసారథి మరోసారి క్షమాపణలు చెప్పారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం జరిగిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌తో కలిసి పాల్గొనడంపై పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమైన విషయం తెలిసిందే. దీంతో పార్థసారథి ఇప్పటికే సీఎం చంద్రబాబుకు క్షమాపణలు చెప్పారు. తాజాగా మీడియా సమావేశం నిర్వహించి కార్యకర్తలకు సారీ చెప్పారు. 'చంద్రబాబు, లోకేశ్ నాకిచ్చిన గౌరవాన్ని ఎప్పుడూ మర్చిపోను. తెదేపా సిద్ధాంతాలను
దెబ్బతీసే వ్యక్తిని మాత్రం కాదు. మళ్లీ ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడతా. తెదేపా కార్యక్రమాల్లో చొరబడటం వైకాపా నేతలకు అలవాటే.

వ్యక్తిగతంగా జోగి రమేష్‌తో నాకెలాంటి సంబంధం లేదు' అని మంత్రి పార్థసారథి తెలిపారు. తెదేపా ప్రతిపక్షంలో ఉండగా సాక్షాత్తు పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు ఇంటిపైకి దండెత్తి వచ్చిన జోగి రమేష్‌తో... సీనియర్ మంత్రి కొలుసు పార్థసారథి, రెండుసార్లు ఎంపీగా పనిచేసిన అత్యంత సీనియర్ నాయకుడు, ప్రస్తుత ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వేదిక పంచుకోవడంపై తెదేపా శ్రేణులు మండిపడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి స్పందిస్తూ సారీ చెప్పారు.

# విపక్షాల నిరసనల మధ్యే స్పోర్ట్స్ బిల్లు

### విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు

### తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాలు విపక్షాల నిరసనల మధ్య పలు బిల్లుకు ఆమోదం తెలిపింది. వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. వాయిదా తీర్మానాల కోసం భారాస, భాజపా డిమాండ్ చేశాయి. భారాస, భాజపా సభ్యుల నిరసనల మధ్యే శాసనసభ మూడు కీలక బిల్లులను ఆమోదించింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండానే ఈ మూడు బిల్లులకు సభ ఆమోదం తెలపడం గమనార్హం. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ అనంతరం సభ బుధవారానికి వాయిదా పడింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లులకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. తెలంగాణ స్పోర్ట్స్ వర్సిటీ బిల్లును మంత్రి కొండా సురేఖ అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసనల మధ్య ఎలాంటి చర్చ బిల్లులకు ఆమోదం తెలిపింది. అదే విధంగా విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. వీటితో పాటు గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ సవరణ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం లభించింది.

టూరిజంపై శాసన సభలో చర్చ జరుగుతుండగా బీఆర్ఎస్ సభ్యులు ఆందోళనకు దిగారు. సభ్యుల ఆందోళనల మధ్య వివిధ బిల్లులకు ఆమోదం తెలిపింది. ÷ూష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానికి యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ అని పేరు పెట్టారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేయనున్న ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)లో నిర్మించే స్పోర్ట్స్ హబ్‌కు సపోర్ట్‌గా స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. కొత్తగా ఏర్పాటు చేసే క్యాంపస్?లో ఒలింపిక్స్ స్థాయి ప్రమాణాలతో సౌలతులు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. స్పోర్ట్స్ యూనివర్సిటీలో దాదాపు 13 కోర్సులు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించింది. అంతర్జాతీయ స్థాయిలో సౌలతులు కల్పిస్తారు. అలాగే స్పోర్ట్స్ సైన్స్ సెంటర్, స్పోర్ట్స్ మెడిసిన్ సెంటర్ కూడా ఏర్పాటు చేయనున్నారు. గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియం ప్రాంగణంలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న స్పోర్ట్స్ యూనివర్సిటీని యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించిన సంగతి తెలిసిందే. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరహాలోనే స్పోర్ట్స్ యూనివర్సిటీని పీపీపీ మోడల్?లో నిర్వహించాలని సీఎం డిసైడ్ కావడం గమనార్హం. క్రికెట్, హాకీ, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్, స్విమ్మింగ్, టెన్నిస్, బ్యాడ్మింటన్, షూటింగ్, బాక్సింగ్, రెజ్లింగ్, టేబుల్ టెన్నిస్, అ÷-లథెటిక్స్, జిమ్నాస్టిక్స్, అక్వాటిక్స్ లాంటి 14 క్రీడలను స్పోర్ట్స్ హబ్?లో పొందుపరిచారు. దాదాపు 70 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న గచ్చిబౌలి స్పోర్ట్స్ స్టేడియంలో ఇప్పటికే వివిధ క్రీడలకు రెడీమేడ్ సదుపాయాలు ఉన్నందున.. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టు వాటిని అప్ గ్రేడ్ చేసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

సీఎం రేవంత్ రెడ్డి సౌత్ కొరియాలో పర్యటించిన సందర్భంలో అక్కడ కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని ఆయన సందర్శించారు. ఇది ప్రపంచంలోనే పేరొందిన స్పోర్ట్స్ యూనివర్సిటీ. ఇటీవల పారిస్?లో జరిగిన ఒలింపిక్స్‌లో సౌత్ కొరియా మొత్తం 32 పతకాలు గెలుచుకోగా, అందులో 16 పతకాలు కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీలో శిక్షణ పొందిన అ÷-లథెట్లు సాధించినవే ఉన్నాయి. ఈ వర్సిటీలో శిక్షణ పొంది, పారిస్ ఒలింపిక్స్‌లో ఆర్చరీ విభాగంలో మూడు బంగారు పతకాలు సాధించిన అ÷-లథెట్ లిమ్ సి-హైయోన్‌ను సీఎం రేవంత్ రెడ్డి తన పర్యటనలో కలిసి అభినందించారు.

భవిష్యత్ ఒలింపిక్స్?చాంపియన్లకు శిక్షణ ఇచ్చేలా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి సాంకేతిక భాగస్వాములుగా కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీ సేవలు వాడుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావించింది. అందులో భాగంగా మంగళవారం తెలంగాణ శాసన సభలో స్పోర్ట్స్ వర్సిటీ బిల్లును ప్రవేశ పెట్టారు. విపక్ష సభ్యుల ఆందోళన నడుమ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం లభించింది.

# హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులుంటే సరే

### వాటి జోలికి వెళ్లబోమన్న కమిషనర్ రంగనాథ్

### చెరువుల పరిసరాల్లో వ్యర్థాలు నింపితే చర్యలు

**హైదరాబాద్:** చెరువులను చెర పట్టి, ప్రభుత్వ భూములను కొల్లగొట్టి అక్రమ కట్టడాలను నిర్మించిన అక్రమార్కులకు హడలెత్తిస్తోన్న హైడ్రా సంచలన నిర్ణయం తీసుకుంది.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులు తీసుకుని కట్టుకున్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని హైడ్రా కమిషర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతి తీసుకున్న, నిర్మించుకున్న ఇళ్లను కూల్చబోము అంటూ మరోసారి స్పష్టత ఇచ్చారు. జూలై తర్వాత నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చెరువు చుట్టు పక్క ప్రక్కల ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలు డంప్ చేయకూడదని అంటూ హెచ్చరించారు. మంగళవారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ కూకట్‌పల్లిలో కాముని చెరువు, మైసమ్మ చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాముని చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడిన తర్వాత జరిగిన ఆక్రమ నిర్మాణాలను మాత్రమే తొలగిస్తామన్నారు. 2024 జూలై నాటికే అక్కడ నివాసాలు వుంటే వాటి జోలికి హైడ్రా వెళ్లదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ నిబంధన వాణిజ్య సముదాయాలకు వర్తించదన్నారు. ప్రభుత్వ విభాగాల అనుమతులున్న నిర్మాణాల జోలికి కూడా హైడ్రా వెళ్లదంటూ క్లారిటీ ఇచ్చారు. కాముని చెరువు, మైసమ్మ చెరువు పరిసరాల్లో నివాసితులు చెరువులు కబ్జా కాకుండా చూడాలని స్థానికులకు విజ్ఞప్తి చేసారు. కాగా.. మూసాపేట, ఖైతలాపూర్ పరిధిలోని కాముని చేరువులో నిర్మాణ వ్యర్థాలతోపాటు మట్టిని నింపి కొంతమంది ఆక్రమిస్తున్నారని, చెరువులకు అనుసంధానంగా ఉండే కాలువలు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి.. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాముని చెరువులో మట్టిపోసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సర్కారు విధానాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణ కోసం పనిచేస్తున్నాం. పేదల జోలికి హైడ్రా మాత్రం రాదు. వాళ్ల ఇళ్లను కూల్చేస్తామనే ప్రచారాలను అస్సలు నమ్మొద్దని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.



వేగుచుక్క

# పెన్షనర్ల జీవితం సవ్యంగా సాగిపోయేలా చూడటం ప్రభుత్వ బాధ్యత.





**అడిషనల్ కలెక్టర్ అంకిత్.**

**తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ "పెన్షన్ డే".**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 17:**

ఉద్యోగి అతి ముఖ్యమైన కాలాన్ని, వయస్సును ప్రభుత్వ సేవ కోసం అంకితం చేసినందుకు ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితం సవ్యంగా సాగిపోయేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని, అది ఉద్యోగుల ప్రాథమిక హక్కు అని నిజామాబాద్ అడిషనల్ కలెక్టర్ అంకిత్ అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్%డ% రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక న్యూ అంబేద్కర్ భవన్లో నిర్వహించిన జాతీయ పెన్షన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తల్లిదండ్రుల బాధ్యతలను కుటుంబ సభ్యులు సక్రంగా నిర్వర్తించినప్పుడు మాత్రమే సమాజం, వ్యవస్థ, అభివృద్ధికరంగా తయారవుతుందని అయన అన్నారు. అధ్యక్షులు కె . రామ్మోహన్ రావు అధ్యక్షతన ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త గా హాజరైన పెన్షనర్ల జాతీయ నాయకురాలు సంయుక్త మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాల ఫలితంగా ఈ పెన్షన్ హక్కును మన పూర్వీకులు సాధించి పెట్టారని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి మీద ఉందని అన్నారు.

17డిసెంబర్ 1982 నాడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రభుత్వాలు శిరోధార్యంగా భావించాలని పెన్షన్ అనేది ఒక హక్కుగా ప్రభుత్వాల దయాదాక్షిన్యాలపై ఇచ్చే దానం కాదని తీర్పులో పేర్కొన్నారని ఆమె అన్నారు. కానీ దానికి విరుద్ధంగా 2004తర్వాత కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చారని దీని మూలంగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పెన్షన్ను ఒక సరుకులా కొనుక్కోవలసి వస్తోందని ఇది ప్రభుత్వాలకు తగదని , ఐదు సంవత్సరాలకు అధికారంలో ఉన్నవారికి పెన్షన్ ఉందని,40 సంవత్సరాలు ప్రజలకు,సమాజానికి సేవచేసిన వారికి పెన్షన్ లేదనటం దుర్మార్గమని ఆమె అన్నారు.గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి మాట్లడుతూ.. పెన్షనర్స్ తన అనుభవం తో సమాజానికి ఎంతో సేవలందిస్తున్నారు.తన జీవితాన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకై కృషి చేశారని వారిని సమాజం గుర్తుంచుకోవాలని అన్నారు. వారు సమాజానికి వెలుగనీ, వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చేస్తామని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ వయోవృద్ధుల జిల్లా అధికారిని రసూల్ బి మాట్లాడుతూ పిల్లల పై ప్రేమతో తల్లిదండ్రులు తమ ఆస్తిపాస్తులను వారసులకు అప్పగిస్తున్నారని ,కానీ దురదృష్టవశాత్తు పెద్దవారి బాగోగులు చూడటానికి అనేకమంది నిరాకరిస్తున్నారని ఇది సమాజంలో కొనసాగాటం దురదృష్టకరమన్నారు. ఈ సందర్భంగా ట్రెజరరీ డిప్యూటీ డైరెక్టర్ కే దశరథ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఈరోజు పెన్షనర్స్ డే ని ఘనంగా పండుగలా నిర్వహించుకుంటున్నారని జిల్లాస్థాయిలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పెన్షనర్లకు ఘనంగా వారి సేవలకు గుర్తింపుగా అతిథులు సన్మానించారు. గత రెండు రోజులుగా జరిగిన రిటైర్డ్ ఉద్యోగుల స్త్రీ పురుష విభాగాలలో జరిగిన ఆటల పోటీలలో విజేత లైనటువంటి వారికి అడిషనల్ కలెక్టర్ ఇతర అతిథులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్, ఈవీఎల్ నారాయణ, హమీద్దుద్దీన్, హనుమాన్లు, ప్రసాద్ రావు, కృష్ణారావు, బాబా గౌడ్, లావు వీరయ్య, లక్ష్మినారాయణ, భోజారావు, హాజరయ్యారు. సిర్ప లింగయ్య, శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఆలపించిన పాటలు, అత్యధిక సంఖ్యలో హాజరైన రిటైర్డు ఉద్యోగులను ఉత్సాహపరిచారు విజయవంతం చేశారు.

## పీఎం కిసాన్ 16 విడత రూ.2 వేలు మీకు రాలేదా?

ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడత సాయం విడుదల చేసింది కేంద్రం. 9 కోట్ల మందికిపైగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. ఓసారి చూసుకుని సరిచేసుకోండి మరి. మిమ్మల్ని అర్థం చేసుకోవడంలో మాకు సహాయపడండి, ఇది మా కంటెంట్ను మరింత బాగా అందించడంలో సహాయపడు తుంది. గత నెల ఫిబ్రవరి 28, 2025 రోజున మహారాష్ట్రలోని యావత్మాల్ పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడత సాయం విడుదల చేశారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. 9 కోట్ల మందికిపైగా రైతుల ఖతాల్లో రూ.21 వేల కోట్లు ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జమ చేశారు. అయితే, చాలా మంది రైతుల ఖాతాల్లో డబ్బులు పడలేదని తెలుస్తోంది. మీకు కూడా పీఎం కిసాన్ 16వ విడత డబ్బులు అందలేదా? అయితే, అందుకు గల కారణాలేంటో తెలుసుకోవాలనుకుంటున్నా రా? మీకు 16 విడత సాయం అందకపోవడానికి ఈ 10 కారణాల్లో ఏదో ఒకటి అయి ఉంటుంది. ఓసారి చెక్ చేసుకుని సరి చేసుకోండి. పీఎం కిసాన్ సాయం అందకపోవడానికి కారణాలు.. డూప్లికేట్ బెనిఫిషియరీ పేరు ఉండడం.. కేవైసీ పూర్తి చేయకపోవడం మినహాయింపు కేటగిరీలో ఉన్న రైతులు అయి ఉండడం దరఖాస్తు చేసుకున్నప్పుడు బ్యాంక్ కోడ్ తప్పుగా ఎంటర్ చేయడం.. బ్యాంక్ ఖాత నిలిచిపోవడం లేదా పని చేయకపోవడం, ఖాతా ట్రాన్స్ఫర్, ఫ్రీజ్ కావడం లబ్ధిదారుడి ఆధార్ నంబర్ బ్యాంకు ఖాతాతో లింక్ చేయకపోవడం.. కచ్చితంగా ఇవ్వాల్సిన సమాచారం అందించకపోవడం... బ్యాంక్, పోస్టాఫీసు పేరు తప్పుగా అందించడం... లబ్ధిదారుడి అకౌంట్ నంబర్ అనేది బెనిఫిషియరీ కోడ్, స్కీమ్కి అనుగుణంగా లేకపోవడం బ్యాంక్ అకౌంట్, ఆధారం నంబర్ అనేది ఇన్వాలిడ్ గా ఉండడం ఫిర్యాదు ఎలా చేయాలి? పీఎం కిసాన్ 16 విడత సాయం అందుకునేందుకు అర్హత ఉన్నప్పటికీ రూ.2 వేలు అందని రైతులు ఉంటే వారు పీఎం కిసాన్ హెల్ప్ డెస్క్ ద్వారా ఫిర్యాదు ఫైల్ చేయవచ్చు. వారంలో సోమవారం నుంచి శుక్రవారం వరకు ఎప్పుడైనా కంప్లైయింట్ చేయవచ్చు. అలాగే ఇ-మెయిల్ ద్వారా మీ సమస్యను రిజిస్టర్ చేయవచ్చు. అలాగే పీఎం కిసాన్ హెల్ప్ లైన్ నంబర్లు 155261 / 011-24300606, పీఎం కిసాన్ టోల్ ఫ్రీ నంబర్ 1800-115-526 ద్వారా మీరు మీ సమస్యను వివరించి పరిష్కరించుకోవ చ్చు. కొన్ని రోజుల్లోనే మీ బెల్లీ ఫ్యాట్ ని తగ్గించుకోండి.

కేవైసీ పూర్తి చేయడం ఎలా? ఇప్పటికీ ఇంకా కేవైసీ పూర్తి చేయని వారు వెంటనే పూర్తి చేసుకోవడం మంచిది. అందులో పీఎం కిసాన్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా ఓటీపీ ఆధారితి ఈ-కేవైసీ పూర్తి చేయవచ్చు. సమీపంలోని కామన్ సర్వీసె సెంటర్కి వెళ్లి బయోమెట్రిక్ ఆధారిత ఇ-కేవైసీ చేయవచ్చు.

## కారు లోన్ కావాలా? ఏ బ్యాంకులో వడ్డీ రేట్లు ఎంతెంత?

మీరు లోన్ తీసుకుని కారు కొనుగోలు చేయాలని భావిస్తున్నారా? ఏ బ్యాంకులో తక్కువ వడ్డీ రేటు ఉందో తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే ఇది మీకోసమే. కారు లోన్లపై వివిధ బ్యాంకులు వసూలు చేసే వడ్డీ రేట్ల జాబితా ఇప్పుడు మనం తెలుసుకుందాం.

మన దేశంలో కార్లు కొనేవారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. సొంత ఇల్లు, కారు అనేది సగటు భారతీయుడి కల. ఈ కొత్త ఏడాది 2025, జనవరి నెలలో దేశవ్యాప్తంగా ఏకంగా 3.94 లక్షల కార్ల విక్రయాలు జరిగాయంటేనే తెలుస్తోంది ఏ స్థాయిలో కార్లకు డిమాండ్ ఉందో అని. ఇందుకు చాలా కారణాలే ఉన్నాయి. అందులో ప్రధానమైనది దాదాపు అన్ని బ్యాంకులు కార్ల కొనుగోలుకు విరివిగా లోన్లు మంజూరు చేయడం. తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తుండడం అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. బ్యాంకులు క్రెడిట్ స్కోర్ 750, అంత కంటే ఎక్కువగా ఉన్న వారికి తక్కువ వడ్డీకే లోన్స్ ఇస్తున్నాయి. అలాగే చాలా బ్యాంకులు కారు ఆన్ రోడ్ ధరలో 80 శాతం నుంచి 90 శాతం వరకు రుణాలు ఇస్తున్నాయి. దీంతో కొత్త కారు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారు ఈజీగా లోన్ పొంది తమ కలను నెరవేర్చుకుంటారు. మీరు కూడా కొత్త కారు కొనుగోలు చేయాలనుకుంటే బ్యాంకులు విధించే వడ్డీ రేట్లు, ప్రాసెసింగ్ ఫీజులు, రీపేమెంట్ ఛార్జీల వంటి వాటి గురించి తెలుసుకోవడం మంచిది. ఇప్పుడు వివిధ బ్యాంకుల్లో కారు లోన్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. కెనరా బ్యాంకులో కారు లోన్లపై వార్షిక వడ్డీ రేటు 8.70 శాతంగా ఉంది.



యూనియన్ బ్యాంకులో కారు రుణాలపై సంవత్సరానికి వడ్డీ రేటు 8.70 శాతం నుంచి మొదలవుతోంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కారు లోన్లపై వార్షిక వడ్డీ 8.75 శాతం నుంచి ప్రారంభమవుతుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కారు రుణాలపై వడ్డీ రేట్లు 8.75 శాతం నుంచి ఉన్నాయి.

బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐడీబీఐ బ్యాంకులో కారు లోన్ వడ్డీ రేట్లు 8.80 శాతంగా ఉన్నాయి.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఫెడర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో కారు రుణాలపై వడ్డీ రేట్లు 8.85 శాతం నుంచి మొదలవుతున్నాయి.

హెచ్డీఎఫ్సీ బ్యాంక్ లో వడ్డీ రేటు 8.95 శాతంగా ఉంది. కర్ణాటక బ్యాంకులో కారు లోన్ వడ్డీ 8.98 శాతం నుంచి ప్రారంభమవుతోంది. ఐసీఐసీఐ బ్యాంకులో కారు రుణాలపై వడ్డీ రేటు 9.10 శాతంగా ఉంది. యాక్సిస్ బ్యాంకులో కారు లోన్ వడ్డీ రేటు 8.20 శాతం నుంచి మొదలవుతోంది. సౌత్ ఇండియన్ బ్యాంకులో కారు లోన్ వడ్డీ 9.27 శాతంగా ఉంది. కరూర్ వైశ్యా బ్యాంకులో కారు రుణాలపై వడ్డీ రేట్లు 9.55 శాతం నుంచి ప్రారంభమవుతున్నాయి. తమిళనాడు మర్కంటైల్ బ్యాంకులో వడ్డీ రేటు 10.70 శాతంగా ఉన్నాయి.

## కోటీశ్వరుల్ని చేసిన సిప్..



మీరు ప్రతి నెలా సంపాదన నుంచి ఏమైనా పొదుపు చేస్తున్నారా? దీనిని పెట్టుబడులకు మళ్లిస్తున్నారా? అయితే మ్యూచువల్ ఫండ్లలో సిప్ విధానంలో మదుపు చేస్తే దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ అందుకోవచ్చు. నెలకు కొంత మొత్తంలో పెట్టుబడి పెట్టుకుంటూ పోతే కొన్నేళ్లలోనే ఎన్నో రెట్ల రాబడి వస్తుంది. ఇలా సిప్ విధానంలో కోటీశ్వరుల్ని చేసిన ఒక ఫండ్ గురించి చూద్దాం. మీరు చిన్నప్పుడు చక్రవడ్డీ (కాంపౌండ్ ఇంట్రెస్ట్) గురించి వినే ఉంటారు. ఇక్కడ తొలుత అసలుపై వడ్డీ వర్తిస్తే.. రెండో సంవత్సరంలో అసలుకు వచ్చిన వడ్డీ.. అసలు అవుతుంది. మళ్లీ దీనిపై వడ్డీ వస్తుంది. ఇలా ఏటా అసలు, వడ్డీ పెరుగుకుంటూ పోతూనే ఉంటుంది. దీంతో బంపర్ రిటర్న్స్ అందుకోవచ్చు. ఇక మ్యూచువల్ ఫండ్లలో ఇలా కాంపౌండ్ ఇంట్రెస్ట్తోనే రిటర్న్స్ ఎక్కువ వస్తాయని చెప్పొచ్చు. ప్రముఖ శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్స్టీన్ కాంపౌండింగ్ను ప్రపంచ ఎనిమిదో వింతగా అభివర్ణించారు. ఇదో మ్యాజిక్ అని చెబుతుంటారు నిపుణులు. అందుకే ఎక్కువ రాబడి అందుకునేందుకు చాలా మంది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులపై ఆసక్తి చూపిస్తుంటారు.

ఇలా కాంపౌండ్ ఇంట్రెస్ట్తో ఇన్వెస్టర్ల తలరాత మార్చిన ఒక మిడ్ క్యాప్ మ్యూచువల్ ఫండ్ గురించి తెలుసుకుందాం. మ్యూచువల్ ఫండ్లలో సిప్ విధానంపై చాలా మంది ఇంట్రెస్ట్ ఉంటుంది. ఇక్కడ ప్రతి నెలా కొంత మొత్తంలో పెట్టుబడి పెట్టుకుంటూ పోవొచ్చు. ఎడెల్వీస్ మిడ్ క్యాప్ ఫండ్ సగటున ఏడాదికి 20.1 శాతం చొప్పున రిటర్న్స్ ఇచ్చింది. ఇది లాంఛ్ అయి 16 సంవత్సరాలు అయింది. నెలకు రూ. 10 వేల చొప్పున ఈ ఫండ్లో సిప్ ద్వారా పెట్టుబడి పెట్టుకుంటూ పోయినవారికి గణనీయమైన లాభాలు వచ్చాయి. ఏడాది వ్యవధిలో 52 శాతం రిటర్న్స్ ఇవ్వగా.. మూడేళ్లలో 27 శాతం చొప్పున రిటర్న్స్ ఇచ్చింది. నెలకు రూ. 10 వేలతో ఏడాదికి చూస్తే రూ.1.20 లక్షల పెట్టుబడిని రూ. 1.51 లక్షలు చేసింది.

ఇలాగే మూడేళ్లలో అయితే 27.2 శాతం చొప్పున రిటర్న్స్ ప్రకారం మీ పెట్టుబడి రూ.3.6 లక్షలు కాగా.. చేతికి రూ. 5.33 లక్షలొచ్చాయి. అదే ఐదేళ్లలో చూస్తే నెలకు రూ. 10 వేల చొప్పున పెట్టుబడి రూ. 6 లక్షలు అవుతుంది. ఇక్కడ వార్షిక ప్రాతిపదికన 29.13 శాతం రాబడి రాగా.. చేతికి రూ. 12.26 లక్షలు వచ్చాయి. ఇక్కడ పెట్టుబడి రెట్టింపు అయిందని చెప్పొచ్చు. కాంపౌండ్ ఇంట్రెస్ట్ మ్యాజిక్ సమయం గడుస్తుంటే తెలుస్తుంటుంది. ఎన్ని సంవత్సరాలు ఎక్కువగా పెట్టుబడి పెడితే అంత ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంటుంది. ఇక ఈ స్కీం 2007 డిసెంబర్లో లాంఛ్ అయింది. అంటే 16 సంవత్సరాలు గడిచాయి. అప్పుడు ఈ ఫండ్లో నెలకు రూ. 10 వేల సిప్ ప్రారంభించిన వారి పెట్టుబడి ఇప్పుడు రూ. 19.2 లక్షలకు చేరింది. ఇక్కడ సగటున 20.1 శాతం రిటర్న్స్ చొప్పున చేతికి రూ. 1.20 కోట్లు వచ్చాయి. దాదాపు పెట్టుబడి 6 రెట్లు పెరగడం విశేషం.

వేగుచుక్క

# లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

బిల్లును ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్

129వ రాజ్యాంగ సవరణ ద్వారా సభలోకి బిల్లు

ఓటింగ్ కోరిన విపక్ష సభ్యులు

స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్

అనుకూలంగా 269, వ్యతిరేకంగా 198 ఓటు

ఒకే దేశం.. ఒకే ఎన్నికల బిల్లుకు లోక్‌సభ అనుమతి

బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ ఆమోదం

తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షాలు

రాజ్యాంగ విధ్వంసం అంటూ ఆందోళన

రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమేనన్న టీఎంసీ



**న్యూఢిల్లీ:** కేంద్ర మంత్రి, తెలుగు దేశం పార్టీ సభ్యుడు పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ బిల్లును స్వాగతిస్తున్నట్టు తెలిపారు. జాతి నిర్మాణానికి ఈ బిల్లు దోహద పడుతుందని చెప్పారు. కాగా.. ఈ బిల్లును ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పలువురు సభ్యులు మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందితే కేంద్ర ఎన్నికల సంఘానికి మరిన్ని అధికారాలు ఇచ్చినట్టేనని తెలిపారు. అధికార పక్షానికి సభలో మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు లేనప్పుడు ఈ బిల్లును ఎలా తీసుకువస్తారని ప్రశ్నించారు. ప్రధానంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిం ది. వచ్చే ఏడాది ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తృణమూల్ సభ్యులు వ్యతిరేకించడం గమనార్హం. అయితే.. ఎన్డీయే కూటమిలోని జేడీయూ, జేడీఎస్ నాయకులు మౌనంగా ఉన్నారు. ఇక, బీజేపీ సభ్యులు మాత్రం ప్రతిపక్షాల వైఖరిని ఎండగట్టారు. ప్రతి బిల్లును అడ్డుకుంటున్నారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. దీనిపై చర్చ సాగుతుందని.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని బీజేపీ సభ్యులు తెలిపారు. అయితే.. అసలు సభలో అధికార పక్షానికి బలం లేనప్పుడు.. ఈ బిల్లును తీసుకురావడంలో ఔచిత్యం ఏంటని కాంగ్రెస్ సభ్యులు నిలదీశారు. మొత్తంగా లోక్‌సభలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎన్డీయే మిత్ర పక్షాలు ఈ బిల్లులకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. కానీ ఈ జమిలి బిల్లును కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయి చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఓటింగ్?కు ముందు జమిలి బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. "129వ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం. రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి చేస్తున్న ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాం" అని కాంగ్రెస్ సభ్యుడు మనీశ్? తివారీ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌కు విరుద్ధంగా బిల్లులను ప్రవేశపెట్టారని ఆయన మండిపడ్డారు. "రాజ్యాంగ సవరణ బిల్లు దేశ ఎన్నికల ప్రక్రియనే సమూలంగా మార్చివేస్తుందని, దీనిపై చర్చ జరగాలని" ఆర్ఎస్‌పీ సభ్యుడు ప్రేమచంద్ర పట్టుబట్టారు."ఏకకాల ఎన్నికల బిల్లు ద్వారా రాజ్యాంగ విధ్వంసానికి పాల్పడుతున్నారు" అని సమాజ్‌వాదీ నేత ధర్మేంద్ర యాదవ్ ఆరోపించారు. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారి తీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. "జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమే" అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి వైరస్ లాంటివని విమర్శించారు. కేవలం ఒక వ్యక్తి (మోదీ) కలను నెరవేర్చేందుకే బిల్లు పెట్టారని బెనర్జీ ఆరోపించారు. జమిలి బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు చెప్పారు. ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ జమిలి ఎన్నికల బిల్లుకు మద్దతు తెలిపింది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బిల్లుకు మద్దతు తెలపగా, విపక్ష సభ్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. శివసేన ఉద్ధవ్ వర్గం బిల్లును వ్యతిరేకించగా, శిందే వర్గం సభ్యులు మద్దతు తెలిపారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్, ఎంఐఎం, సీపీఎం సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఎన్సీపీ ఎస్పీ సభ్యురాలు సుప్రియా శూలే బిల్లును వ్యతిరేకించారు. టీఆర్ బాలు కోరినట్లు బిల్లును జేపీసీకి పంపించి చర్చకు ముగింపు పలకాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచించారు.

## విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి




హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టు బిగ్? రిలీఫ్?ను కల్పించింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్నతమైన వైద్యవిద్య కోసం వెళ్లి చదువునభ్యసించిన తెలంగాణ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో జీవో 140ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం అప్లై చేసుకునే విద్యార్థులలో ఇంటర్ చదువుకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణ రాష్ట్రంలో చదివిన వారినే స్థానికులుగా పరిగణించేలా ప్రభుత్వం జీవో నెంబర్? 33ను జారీ చేసింది. దీనిపై కొందరు బాధితులు అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానికతకు సంబంధించిన రూల్స్? అండ్? రెగ్యులేషన్స్?ను కొత్తగా రూపొందించాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు గతంలో జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతించింది. కోర్టులో పిటిషన్? వేసిన 135 మంది వైద్య విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయశాఖ సమీక్ష చేసింది. న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులను కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా మరోసారి విడుదల చేసింది.తెలంగాణలో ప్రస్తుతం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటా కింద భర్తీ అవుతున్నాయి. మిగిలిన సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. వీటికి అదనంగా ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటా కింద భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉన్నాయి.

## కేటీఆర్ మెడకు ఫార్ములా ఈ-రేస్!

సోమవారం తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసిన తరువాత మంత్రి పొంగులేటి మీడియా చిట్ చాట్ లో ఆసక్తికరమైన వ్యాఖ్య చేశారు. తెలంగాణలో ఏ బాంబు పేలుతుందో త్వరలో కేటీఆర్ కు తెలుస్తుందని అనటం. దీని ద్వారా కేటీఆర్ అరెస్టు తప్పదని చెప్పకనే చెప్పారాయన. మరోవైపు, తనను ఎప్పుడు అరెస్టు చేస్తారా అని ఎదురుచూస్తున్నట్టుగా ఉంది కేటీఆర్ స్పందన. అరెస్టు చేసుకుంటే చేసుకోండి.. జైల్లో యోగా చేసుకుంటా.. తర్వాత వచ్చి పాదయాత్ర చేసుకుంటా అని. ఈ మధ్య కాలంలో జైలుకు వెళ్లిన వారంతా సీఎంలు అవుతున్నారనే సెంటిమెంట్ తనకు కూడా పని చేస్తుందని కేటీఆర్ అనుకుంటున్నారేమో తెలియదు. కానీ, ఆయన అరెస్టుకు దారితీస్తున్న ఫార్ములా ఈ-రేస్ కు సంబంధించిన కేసుతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాడుతుండగా అదే స్థాయిలో అధికార పార్టీ వైపు నుంచి రీసౌండ్ వస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరుపుతామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ సర్కార్.. ఆ దిశగానే అడుగులు వేస్తోంది.

ఇప్పటికే చాలా విషయాలపై ఏసీబీ విచారణ జరుగుతోంది. ఇందులో ఒకటిగా హైదరాబాద్ ఫార్ములా ఈరేసు కూడా ఒకటి. ఈ వ్యవహారం ఇప్పుడు కేటీఆర్ మెడకు చుట్టుకుంది.

ఫార్ములా ఈ కార్ల రేస్ కేసులో కేటీఆర్ ను విచారించేందుకు సర్వం సిద్ధమైంది. ఆయనను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఏసీబీకి అనుమతిస్తూ గవర్నర్ ఇచ్చిన లేఖపై సోమవారం కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. సీఎం రేవంత్ ఈ సమావేశంలో ఎంక్వైరీపై నిర్ణయం తీసుకు న్నారు. ఆ వెంటనే సీఎస్ శాంతికుమారి.. గవర్నర్ నుంచి వచ్చిన పర్మిషన్ లెటర్ ను ఏసీబీకి అందజేశారు. దీంతో ఒకటి, రెండు రోజుల్లోనే కేటీఆర్?ను ఏసీబీ విచారణకు పిలిచే అవకాశం కనిపిస్తోంది.

ఈ కేసులో కేటీఆర్ పాత్రపై పక్కా ఆధారాలను సేకరించిన ఏసీబీ.. ఆయనను ఎంక్వైరీకి పిలవా లని ఇప్పటికే భావించింది. కానీ, కేటీఆర్ ఎమ్మెల్యే కావడంతో విచారణకు అనుమతించాలని ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. న్యాయ సలహా తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు ఇటీవలే అనుమతి ఇచ్చారు. తాజాగా అనుమతి లేఖ కూడా అందడంతో కేటీఆర్ ను ఎంక్వైరీకి పిలిచేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేసుకుంటోంది.

## "రక్తదానం"తో ప్రాణదాతలు కావాలి.







నూడ చైర్మన్ కేశవేణు పిలుపు.

ఘనంగా శ్రీ ఇందూరు మదర్ హుడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మూడవ వార్షికోత్సవం.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 17:**

"రక్తదానం"తో ప్రాణదాతలు కావాలని నూడ చైర్మన్ కేశవేణు పిలుపునిచ్చారు.

శ్రీ ఇందురు మదర్ హుడ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మూడవ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మెగా రక్తదాన శిబిరన్ని నూడ చైర్మన్ కేశవేణు ప్రారంభించారు. ఈ సందర్భంగా కేశ వేణు మాట్లాడుతూ, జిల్లాలో తలేసేమియా వ్యాధిగ్రస్తులకు బ్లడ్ బ్యాంకులలో రక్త నిల్వలు కొరత గుర్తించి వారి కోసం ఇందూరు మదర్ హుడ్ హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ తేజస్వి, డాక్టర్ రాజేష్ ప్రత్యేకంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. మదర్ హుడ్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ తేజస్వి మాట్లాడుతూ, తమ హాస్పిటల్ వార్షికోత్సవం ఎటువంటి ఆడంబరాలు లేకుండా కేవలం తలసేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తాన్ని సేకరించి రెడ్ క్రాస్ కు అందజేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల పైబడి నుండి 65 సంవత్సరాల వరకు ఆరోగ్యవంతులు ఆడ మగ తేడా లేకుండా ఎవరైనా కనీసం సంవత్సరానికి ఒక్కసారి రక్తదానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్నవారిని కాపాడగలుగుతమన్న ఆత్మ సంతృప్తి కలుగుతుంది, ఆరోగ్యానికి మంచిదని, సమాజానికి ఎంతో ఉపయోగపడిన వారావుతారన్నారు. రక్తదానం చేసిన ప్రతి రక్తదాత కు రియల్ హీరో జ్ఞాపిక తో సన్మానించారు. దాదాపు 68 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందూర్ మదర్ హుడ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ కరిపే అక్షయ్ కుమార్, జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరిపే రవీందర్, రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సా ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రాజశేఖర్, టీఎన్జీవోస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గైని గంగారం, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల ప్రసాద్, వంజరి సంఘం జిల్లా అధ్యక్షులు బోనేకర్ భూమయ్య, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ ఇరుకుల వీరేశం, బీసీ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్, బసవరాజ్, చింతల శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ లో డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి వైద్య శిబిరం.

## 135 మందికి కంటి పరీక్షలు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 17:**





నగరంలోని డాక్టర్స్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి నిజామాబాద్ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ క్లబ్ లో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు దాదాపు 135 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఉదయం 11 గంటల నుండి శిబిరం ప్రారంభం కాగా, సాయంత్రం వరకు కొనసాగింది. చాలా మందిలో దగ్గరి చూపు సమస్యతో బాధపడుతున్నవారు ఉన్నట్లు డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి ఆప్తమాలజిస్ట్ విజయ్ తెలిపారు. నేత్ర సమస్యలున్నా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సర్జరీని జర్నలిస్ట్ హెల్త్ కార్డు పై ఉచితంగా చేస్తామని డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది గణేష్, చరణ్, అంకుష్ లు తెలిపారు. శిబిరంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైర శేఖర్, కోశాధికారి సందీప్ పాటు సీనియర్ జర్నలిస్టులు కుంచె వెంకటేష్, జమాల్ పూర్ గణేష్, సిరిగాధ ప్రసాద్, బొబ్బిలి నర్సయ్య, పంచరెడ్డి శ్రీకాంత్, గంగదాస్, రాజేష్, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ ప్రమాద బాధితులను భారత్ కు రప్పించాలి.

- కేంద్ర మంత్రి కి ఎంపీ అరవింద్ వినతి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 17:**





దుబాయ్ బస్సు ప్రమాదంలో భారత దేశానికి చెందిన అనేకమంది గాయపడ్డ విషయం తెలిసిందే. అయితే వారిని వీలైనంత తొందరగా భారత్‌కు రప్పించే విధంగా చూడాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ కేంద్ర మంత్రి జయశంకర్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన లేఖ రాశారు. బాధితుల్లో పలువురు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి చెందిన వారున్నారని ఎంపీ లేఖలో పేర్కొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబురాల్లో విద్యార్థుల ప్రతిభ.

- అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, డిసెంబర్ 17:**



చెకుముఖి సైన్స్ సంబరాలలో జిల్లాకు మూడవ స్థానం సాధించినందుకు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. ఈ నెల 14 నుండి 16 వరకు ఆదిలాబాదు లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జరిగిన చెకుముఖీ సైన్స్ సంబురాల్లో కామారెడ్డి కి తృతీయ బహుమతి సాధించిన సందర్భంలో మంగళవారం జిల్లా కలెక్టర్ ను లింగం పేట్ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి సాధించడం అభినందనీయం అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని తెలిపారు. సమాజ ఉన్నతికి కారణమైన సైన్స్ రంగంలో ప్రతిభ కనబరచడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. చేకుముఖి సైన్స్ సంబురాల్లో పాల్గొన్న విద్యార్థులు పి.రాహుల్, అబ్దుల్ రెహమాన్, ఎం.ముఖేష్ లను కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి దయానంద్, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, ఆర్.ఎల్.సి. కిరణ్ గౌడ్, ప్రిన్సిపాల్ పి.వెంకటరమణ, స్కూల్ కో ఆర్డినేటర్ రామ్ గోపాల్, గైడ్ టీచర్ డి.మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ నియోజకవర్గానికి రూ" 100 కోట్లు కేటాయించాలి.



- అసెంబ్లీలో ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ డిమాండ్.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 17:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకపోవడం సిగ్గుచేటని ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే మాట్లాడారు. కొడంగల్ కు రూ.4వేల కోట్లు మంజూరు చేస్తే, తమ నియోజకవర్గానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. బీజేపీ ఎమ్మెల్యేలపై పక్షపాత వైఖరిని ఖండిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే అర్బన్ నియోజకవర్గానికి రూ.100 కోట్ల స్పెషల్ ఫండ్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.